కథ

# చావు పుటకలు

డాక్టర్. కె.వి.ఎస్. రామారావు

చావుని గురిచ్చి అదే పనిగా ఆలోచిన జెయ్యిటం ఎప్పట్నించి అలవాటయ్యిందో నాకు గురుతు లేదు గాని వూహ దెలిసిన కాడ్నించి మొదులు పెట్టానంటే ఉతారుగా సరిపోద్ది. వుట్టిన కాడ్నించి చావులు జూసినోడికి మరి చావు గురిచ్చి గాక చంపాదన గురిచ్చి వత్తాయా ఆలోచిన్లు? అందుట్లోనూ వొయిను మీద పడే కొందికీ, కాల వునుకుడు కొట్టిందెబ్బ గొట్టకుండా కొట్టే కొందికీ, యిదేందిరా యీ బతుకు యిట్టాగుందీ అసలు మనకేనా కాపోతే అందరికీ యిట్టాటి దెబ్బలు బడతయ్యా, మడుసులికి యిన్నిన్ని కట్టాలెందుకు గొత్తయ్యి, యిదంతా యిదిలికితవా కాపోతే యింకేందయినా కీలకం వుందా, అని యిట్టాంటి యెర్రి మొర్రి ఆలోచిన్లన్నీ బుర్రలో తిరిగే కొందికీ అటుదిరిగి యిడుదిరిగి కడాకి చావు కాడికి వత్తది యవారమంతా.

ఎవురో యాదాంతి జెప్పినట్టు యీ బతుకూ చావూ, పగులూ, రేత్రీ ఐతే యింక మధిసి పని పగులంతా కట్టపట్టం రేత్రికి తొంగోటం ఏవా ఎంది? ఉప్పుడు నాకు వుజ్జాయింపుగా వొందేల్ల దాకా వుంటయ్యి గదా! ఇన్నేల్లల్లో ఎంత మంది గొప్ప గొప్పోల్లు బతుకు గురిచ్చి, బగమంతుడి గురిచ్చి, కరమం గురిచ్చి, దరమం గురిచ్చి, పోయిం జలమల గురిచ్చి, వొచ్చే జలమల గురిచ్చి అన్నీ దెల్పినట్టు అందరికీ ఉపన్నేసవాలు జెప్పి, తీరా వాల్ల కాడికొచ్చేటప్పటికి మల్లగుల్లాలు బడి మట్ట గుడిసిలి మల్లే కొట్టుకోని డాకటేర్లెంట పరిగెత్తి అచుపత్తుర్ల సుట్టూ దిరిగి ఆత్తులన్నీ అమ్ముకొని కడాకి కుక్క చావులు చావటం సూడ్లేదు! అసల్నాకు అనిపిత్తన్నదేందంటే, పెద్ద పెద్ద బొక్కులు ముందలేసుకొని తెగ జదివేసే వోల్లు కదువులో సల్ల కదల్నంత వరికీ సిలక పలుకులు పలకతారు గాని, యిది గవక యీడిసి వొక్క దెబ్బ గొట్టిందంటే సాలు దడుసుకొని ఎనక్కి దిరిగి సూడకుండా గోసిలు వూడేటట్టు పరిగెత్తే వోల్లే గాని దైర్నంగా నిలబడి 'ఏందశా నీ దెబ్బలికి నీరుగారి పోతానను కున్నావా యేంది? నువ్వువొంద దెబ్బలు గొట్టినా నిటారుగ్గా వుంటా. కావల్నంటే శాలెంజి కాసుకో' అని నిలబడే మొగోడేడీ?

మా పిల్లగాల్లతో యిట్టాటి మాటలు మాట్టాడితే యెప్పుడూ పాశానంలో వుండీ, పీనిగిల్ని జూసీ జూసీ యిట్టాగయినావు. మాతో వొచ్చి పట్నంలో వుండగూడదో ఆయిగా కాలిమీన కాలేసుగ్గూకో వచ్చునంటారు. వొందేల్ల పాటు నాకూ యీ సాశానానికి బిడ్డకీ, తల్లికీ వున్న సంమందం ఉప్పుడు తెంచేసుగోని వోరూ దెలీని యాడకో బొయ్యి ఆడ చావాల్నియేంది? ఒక మాట సెబుతా యినుకో! ఈ కట్టె వుట్టింది మట్టి మీన. యిన్నాల్లూ దిన్నది యీ బీడు కూడు. బతికింది యీ గెడ్డ మీన. కడాకి యిక్కడ్నే మట్లో కల్పి పోవాల్న. ఇంతకి మించి యేరే దార్లేదు.

అన్నట్టు వేమ బూమ్మీద బడ్డది గూడా యీ పాశానంలోనే నంట! ఆయాల మా యమ్మ వుల్ల లేరేటందికి అదుగో ఆడ పెద్ద తోవుండేది. ఆడకి బొయ్యి యేరుకొని కట్ట గట్టుకోని వత్తావుంటే పాశానంలోకి వొచ్చేటప్పటికి ఆయాసం వొచ్చి అదుగో ఆడ లచ్చువమ్మ చమాది కాడ కాసేపు కూకుందట. మా యయ్య కాత్త అవతలగా ఒక పీనిగని తగలబెట్టే పన్లో వున్నాడంట. ఇంతట్లోకి మాయమ్మకి నెప్పులొచ్చినయ్యి. ఇక్కడ్నించి యింక కదిలేట్టుగా లేదన్జెప్పి మాయయ్య పల్లెకి పరుగెత్తుకొని బొయ్యి మంతరసాన్ని పిలచకొత్తే ఆయమ్మ ఆ చమాది కాడ్నే వురుడు బోసిందట! ఆ లచ్చువమ్మ మా దొడ్డ తల్లంట. ఆ యమ్మ చమాది కాడ వుట్టానని నాకు లచ్చువయ్యని పేరు పెట్నారు.

నాకు పదియేనేల్లు గూడా రాకండానే మాయయ్య సెర్లో శాపలు బట్టానికి బొయ్యి పక్కన సావాసగాడి తోటి ముచ్చట్లాడతా వుండి, సూసుకోగుండా పెద్ద గోతులోకి కాలు జారి పడ్డాడు. ఈతలో గట్టోడే గాని మరి ఆయాల యేం ముసిచ్చిందో యేందో ఒక పాలి ముని గిసోడు మల్లీ తేల్నేలేదు. మా యమ్మ గూడ వుంకో యాడాద్దిరక్కుండానే నాగుబాం కర్సి చచ్చింది. అట్టా మొదులయ్యింది చావుల్ని జూసే పని. అంత దాకా మాయయ్య జేత్తన్న పనవమాట.

మాయయ్యా, మా ఎంకటేసులు మావా ఆడతా బాడతా కలిసి జేసే వోల్లు పీనిగ్గిలికి గోతుల్దవ్వే పనీ, పీనుగిల్ని గాల్చే పనీని. మాయయ్య బోయాక చిన్నాయినొకాయిన మాయయ్య బదులికి మొదులుపెట్నాడు గాని ఆయినసలే అరబకుడు. ఈ పనాయన వొంటికి బడింది గాదు. ఇగనింతట్లో మాయయ్య గూడా పోవటంతోటి యింటో పెద్దన్నని నాకప్పగించ్నారు. ఎంకటేసులు మావ నాకు అన్ని మెలుకూలు నేరిపిచ్చాడు. ఆ తరవాత ఆయిన కూతుర్ని గూడా నాకిచ్చాడు. పాపం బలే మంచి మడిసిలే. మొదట్టో మొదట్టో పని అంతంత మాత్తరంగా వుండేది గాని కొన్నేల్ల తరవాత అద్దమ రేతిరి కాడ పెద్ద ఉప్పెనొచ్చింది సూడూ! వూల్లో మొత్తం యాబై మంది దాకా చచ్చారూ! అప్పట్నించి మాత్తరం దసి దిరిగింధయ్యా! ఊర్నిండా జెనం పెరగటం వల్లనయితే గానీ, కొత్త డాకటేర్లొచ్చి ఆచుపత్తుర్లు పెట్టిన వల్లయితే గాని అప్పట్నుంచి తిండి గింజలికి ఎతుక్కునే బని లేకుండా బోయింది.

ఇక పని బెరిగే కుందికీ పాశానంలోనే వుంటం, తింటం అయిందాయె. చచ్చే వోల్లకి మరి పగులూ, రేత్రీ అని వుండదు గందా! అట్టాగే పీనిగిల్ని దెచ్చి పారేసేవోల్లు గూడా యెప్పుడు బడితే ఆవటం జేత్తన్నారయ్యే! అందుకని చావామాట్లు రేత్తిర్లు పడగ్గూడా యిక్కడే మొదులయ్యింది. మంచం దెచ్చుకోని మర్రిసెట్టు కింద యేసుకోని పడుకోని మొబ్బుల్నీ, సుక్కల్నీ జూస్తా వుంటే యెక్కడ్లేని ఆలోచిన్లూ తేందుట్టి మీన గవకరాయెత్తే యీగిలొచ్చి సుట్టుకున్నట్టు వొచ్చి సుట్టు కుంటయ్యి. 'అసలు మడుసులు యీ లోకాన యెందుకు పున్నట్టూ! వుండి యేవి చాదిత్తన్నట్టూ! యిదంతా నిజవా! కాపోతే ఆ యాదాంతులు సెప్పేట్టు యేందన్నా నాటకవా? ఎవరీల్లని యీడకి బంపుతున్నారు? మరి యీడ బుట్టే కట్టెల్లోకి ఎట్టా వెట్టతారూ? తరవాత్తరవాత మల్లీ ఎట్టా బయిటికి లాగుతారూ? యిక్కడ్నించి ఎక్కడికి లాక్కబోతారూ!' అని ఇట్టా అట్టా ఆలోచిచ్చుకుట్టా వుంటే దిక్కూ దారీ లేని సీకటి పారంగంలో పడుత్తు న్నట్టుంటది. సెప్పమరిశావయ్యో! ఒగసారీ ఒక చావకారు గోరు చత్తే పెద్ద వూరేయింపు కింద దీసకొచ్చారు పీనిగని. ఎవరో పెద్ద చావులోరు గూడా వొచ్చి శావా మంతరాలు జదివి ఎయ్యెయ్యో వూజిలు జేసి యమ అడావుడి అడావుడి జేసి అందర్నీ ఆడలగొట్టి పారేస్నాడు. జీవాత్తమ పరవాత్తవ అని ఎయ్యెయ్యో పెద్ద పెద్ద మాట్లు జెప్పి ఆరతం గాని పోకాలంట అయ్యెయ్యో జదివి పొద్దు బొయ్యేదాకా ఉపన్నేసనం జేశ్నాడు. అప్పడాయిన్ని అడిగా నా చందేయం. 'చావులోరూ మరి మడిసి చచ్చాక ఆ జీవాత్తమ ఎట్టా బయిటి కొత్తదీ? ఏవవుద్దీ?' అని. మరి నాయంటోడు అడిగిందా



నికి వాయంటోడికి అరతవయ్యేట్టు చమాదానం జెప్పటం పరువు తక్కవనుకున్నాడో ఏందో గాని ఏందో జెప్పినాడయ్యా ఎంత చేపో. ఆ చోది మంచి వాకు అరతవయ్యింది ఏందంటే చచ్చిన మడిసి జీవాత్తవ చూచ్చవ రూపంలో ఎవుల్లికి కంటబడకుండా బైటికొచ్చి కొన్నాల్లపాటు కలేబరం సుట్టుపక్కల్నే వుంటదనీ, ఆతరవాత యింకేందో లోకానికి బొయ్యి, కొంతకాలవుండి తరవాత మల్లా యింకో జలమం ఎత్తటానికోసరం యిక్కడి. కి తిరిగొచ్చి అంతకి మునువు జలమల్లో జేస్న పాప వున్నేల్ని మట్టి యింకో జలమం ఎత్తటానికోసరం యిక్కడికి తిరిగొచ్చి అంతకి మునువు జలమల్లో జేస్న పాపవున్నేల్ని బట్టి ఏదో ఒక జెంతువు కింద బుట్టుద్దని, కాపోతే, కోరికలు దీరకండా ఆటి గురిచ్చే అదే పనిగా అనుకుంటా చత్తే మాత్తరం ఆ జీవాత్తవ పెరేతంగా మారి యీ లోకానికీ, ఆ లోకానికీ మద్దిలోనే యాలాడుద్దంట! ఇదంతా జెప్పి ఆ చాములోరు వూవకవొచ్చినట్టు చిందులే నుకుంటా' ఎయ్యెయ్యో పెద్ద పెద్ద మంతరాలు జదివి చావకారు గోర్ని పారగానికి చరాచరి పంపి చ్చానని గరిజిచ్చి చెప్పినాడయ్యా. ఇంక జూడు ఆ చావకారు కొడుకులు వుబ్బి తబ్బిబ్బయ్యి చావు లోరికి అవ్వడికవ్వడే ఎయ్యిన్నూట పదార్లు దెప్పిచ్చి అక్కడికక్కడ్నే సదివిచ్చుకున్నారు.

ఇంక అవ్వడయ్యిందయ్యా అచలైవ తవాస! ఆ రేత్తిరికి రేత్తిరే ఆ మామబావ్వ చావులోరు ఎవుల్లకీ దెలీకుండా మునుగేసుకొని కల్లుపాక్కాడకి బొయ్యి సిత్తుసిత్తుగా తప్పదాగి ఆ మత్తులో కాలు మడుసుకోటానికి బోతా వుండి దారిదప్పి బొయ్యి సెర్లో బడితే తెల్లారి పొద్దుటికి ఆయిన పీనిగ ఏనిగంతయ్యి బైకి దేలింది. చావకారు జీవాత్తవ పారగానికే బొయ్యిందో ఇంక యాడకి బొయ్యిందో మనకి తెల్దు గాని చావులోరి జీవాత్తవ మాత్తరం దెయ్యివై చారా కొట్టు చుట్టూ తిరగతందన్జెప్పి జెనం బైవడి సీకటి బడితే ఆ సాయిలికి బోవటం మానుకొన్నారు.

*** *** ***

దెయ్యాల మాటొత్తే జాల్నయ్యా నాకు మన బూతాల అనవయ్య గురుతొత్తంతాడు ఎవ్వడూ. పాపం చచ్చి యే లోకాన వుండాడో గాని బతే చందడి మడిసి గదూ. సుట్టుపక్కల వూల్లల్లో ఎవురికన్నా వొంటో బాగా లేదని దెలిస్తే సాలు పరిగెత్తుకుంటా వొచ్చేవోడు వా కాడికి. అంటే ఆ బాగలేవోల్ల సుట్టపక్కాల్లో ఆల్లంటే గిట్టనోల్లు ఎవుల్లన్నా ఆ మద్ది కాలాన చచ్చారేవో కనుక్కుంటా నికన మాట. ఆ తరవాత వాల్లింటికి బొయ్యి చచ్చినోల్లు ఎవుల్లో దెయ్యిం అయ్యారన్జెప్పి ముగ్గు లేసి నిమ్మకాయిలు గోసి పసువులూ, కుంకాలూ జల్లి హాట్ హూట్ అని కేకలేసి ఎంతైనా బీబచ్చం జేసి సుట్టుపక్కలోల్లందర్నీ అడలగొట్టి దెయ్యాన్ని చీచాలో బట్టి డబ్బులు వచూలా జేసుకొని గాని వొచ్చేవోడు గాడు. ఐతే యే మాటకామాటే జెప్పకోవాల. నాకూ దాంటో కాత్తో కూత్తో వాటా యిచ్చేవోడులే పాపం.

ఒక పాలి ఏమయ్యిందంటే యిట్టాగే ఉంకో వూల్లో ఎవురింటోవో వూజిలు బెట్టి అడావుడి జేసి



## విజయశాంతి ధైర్యం

ఓ ప్రక్క సినిమాల్లో తిరుగులేని హీరోయిన్‌గా నెంబర్‌వన్‌గా చలామణి అవుతూ రాజకీయాల్లో దిగి భారతీయ జనతాపార్టీ తీర్థం పుచ్చుకున్న విజయశాంతికి రాజకీయంగా ముస్లిం సోదరుల మద్దతు రాకపోవచ్చునేమోనన్న ప్రశ్నకి బదులిస్తూ "అవన్నీ ఆలోచించుకునే ఇందులో అడుగుపెట్టాను. ఇక వెనకడుగు వేసే ప్రశ్నే లేదు. అయినా ఇలాంటి చిన్న చిన్న విషయాలకి బెదిరిపోయి రంగుమార్చే తత్వం కాదు నాది" అంది ధైర్యంగా.


అద్దరేత్తిరవ్వడు ఇంటికి తిరిగొత్తన్నాదు. మంచి సీకటి రాత్తిరి. ఒక్కడే మడిసి. ఎవురన్నా తోడొత్తావని వాల్లంటే దెయ్యాలూ, బూతాల్తోటి రోజూ రేత్తిరి వూట గోలీకాయలాట ఆడేవోడ్ని, ఆటికసలు వేవంటే ఎక్కడ్లేని అడలు, నేను మంతరం ఏస్తే ఎంత కూర మురగం ఐనా బొమ్మ మాదిరిగా నిలబడాల్సిందే. అట్టాంటోడ్ని నాకు బయవేటి అజ్జెప్పి అల్లని నానా కూకలేసి బైల్దేర్నాదు. అవ్వట్లో యిక్కడంతా సెట్లూ, పుట్టా దట్టంగా వుండేయ్యి. వడటాన్కి వుంది దొంక దారేనయ్యో. అవ్వడకింకా రోడ్డు ఏరువడ్డేదుగా. కూల్లోకి బోవాల్నంటే యిదుగో యీ పాశావానకి పక్కన్నుంచే బోవాల్న. అవ్వడేవయిందీ! అదుగో ఆడ దొంక దిరిగేటప్పడికి అవవయ్యకి ఎదురుగ్గా నిలబడుందయ్యా ఒక దెయ్యం. ఒహ మాదిరి లావుగా, పొడుగ్గా నిలబడుందవ మాట. మనోడికింక కాల్లూ, సేతులూ ఆడలా. ఎవక్కి బోదామంటే ఎంటబడి బీక్కదింటదని బయిం. ముందుకి బోవవాల్నంటే మరి దాని పక్కనించే వడవాల. ఏంజెయ్యాల్నింక? అవ్వడికీ గుండిలు సిక్కబట్టుకోని వొచ్చిన మంతరాలన్నీ జదివాడు. ఉపయోగం గనపల్లా. అక్కడే కూసుని ముగ్గు లేశాడు. సిందులేశాడు. హాట్ అన్నాడు. హూట్ అన్నాడు. దెయ్యం బట్టి చీవాల్లో బెట్టి వట్టు ఎక్చన్ జెయ్యిటవే గాని మనోడికి విజంగా ఏవన్నా దెల్సునా చచ్చునా? ఉవ్వడు మరి నిజంగానే ఆ దెయ్యివొచ్చి ఎదట మల్సువేటవ్వటికి ఇంకేవుంది? అయ్యగారికి పంచి దడిసిందాయె! ఓర్నాయనో యియ్యాలతో మన కత ఐపోయిందిరా. యిది నా నెత్తురు దాగి సీలసకదింటానికే వొచ్చింది. యివ్వడు నన్ను గాపాడే వోడెవుర్రా బగుమంతుడా అజ్జెప్పి గుడ్డులేలేసి దానెదురుగుండా ఆ ముగ్గుల మద్దెనే కూలబడ్డాదు. అట్టాగే ఎంత చేపు జూత్తాడు దాన్ని మాత్తరం? చూత్తండగా, చూత్తండగా, చూత్తండగా ఎవ్వడో తెలీకుండానే నిదరబట్టింది. అక్కడ్నే బడి నిదరబొయ్యాడు.

ఇగబోతే నేను ఆ తెల్లారగట్ల వక్కూరు బొయ్యే పనుండి ఆ దొంకనే బైల్దేర్నా. అనక మసగ్గా తెల్లారతండ బట్టి కాత్త కాత్త ఎలుగొత్తంది. దొంక తిరుగుదు కాడ జూత్తునూ బాట మద్దిలో గజిబిజిగా ముగ్గులూ, ఆటి మీన అడ్డదిడ్డంగా పడుకొని అనవయ్యా! అసులికి కదేందో అప్పటికి నాకు తెల్దు గదా! ఇదేందిరా మనోడు ఇక్కడ బదుకున్నాడెందుకా? అనుకొని తట్టి నిద్దర్లేపితిని. ఇంక జూడూ! మనోడు ఉలిక్కి పడి లేసి వొకటే బిత్తర జూవులు నూడటం. నన్ను గురుతు బట్టనేలే. "ఓయ్ అనవయ్యా నేనూ లచ్చివయ్యని, యీ యాలవ్వడు యిక్కడ బదుకున్నవేందయ్యా" అనంటే "దెయ్యం, దెయ్యం " అంటాడూ నా ఎనక్కి సెయ్యి సూపిత్తాడు. ఇదేందో సిత్తరంగానంది పేలాపం మల్లే వుందే అని ఏవుందా? అని ఎనక్కి దిరిగి జూతునూ అక్కడుంది సగానిగ్గొట్టేసిన తాడిసెట్టు. "దెయ్యం ఏందయ్యా? అది తాడిసెట్టు కదూ" అనంటే "కాదు, కాదు..అది దెయ్యివే"నంటాడు. సరే నన్నెప్పి చెయి బట్టుకొని లేవదీయబోతే ఒకటే ఒనుకుదూ, ఒల్లంతా దారాపాతంగా సెవట. దైర్నం జెప్పి సెట్టు కాడికి దీసకబొయ్యి సేతిని తాకిచ్చి జూపిత్తే ఇంక జూడూ ఎర్రి నవ్వు నవ్వుతా అంటాడూ, "నా మంతరాల్తోటి దెయ్యాన్ని తాడిసెట్టు జేసినా"నని. "ఒరి నీ గోతాలు యింకెవుడ్దెగ్గిరన్నా గాని నాకాడ గొయ్యబాకయ్యా. నిన్న యీ దార్నే ఎల్లినోడివి ఎల్లాయి గొడుకు పుల్లాయి సెట్లు గొడతంటే సూల్లేదా ఏంది?" అనడిగితిని. దాంతోటి నా దెగ్గిర ఆయిన పవ్వలుడకవనుకున్నాడో ఏందో గాని మెత్తబడి పోయ్యి యీ చంగతి ఎవురుతోటీ సెప్పొద్దని మొత్తుకోని బిడ్లమీద ఒట్టుబెట్టిచ్చుకున్నాడు. 'పోన్లే ఆయన నోటికాడ కూడు ఎందుకు దియ్యాల్న' అని వేమా ఇంతకాలవూ ఎవురుతోటీ అన్లా. నరే! తరవాత ఆయిన్ని కాలవకాడికి దీసకబొయ్యి నన్నీల్లతో మొకం కడిగి "అసలేం జరిగింది జెప్పవయ్యా?" అంటే అవ్వడు జెప్పకొచ్చాదు కదంతా. సెప్పివంతసేవూ నవ్వలేక నచ్చావనుకో. ఐతే అనవయ్య ఒక్కడని గాదు గాని యిదుగో నా తల్లో యెంటికలంత మంది మ్మాశా బూతవయిద్దుల్ని. ఎరగని మాయి జెనం ముందల ఎయ్యోయ్యో పెద్ద మాటల్జెప్పి మంతరాలు, తంతరాలూ వొచ్చనట్టు కేకలు బెట్టి జెవాల్ని అడలగొట్టటవే గాని యిాల్ల లోపల నరుకంతా ఒకటే మూనలోది గదూ. ఈ దెయ్యాలూ, బూతాలు నిజంగా గనక వుంటే యిన్ని యాల్లబట్టి పగులూ రేత్రీ పాశావంలో గడపకొత్తన్నోన్ని నాకు ఒక్క పాలి గూడా అగుపడకుండా బొయ్యి వుల్లో జెవాన్నెట్టా పట్టుకుంటయ్యో నాకు తెలవట్లా.

ఐతే ఒకటి జెప్పకోవాల్న. జెవాబా బల్లల్లోకి బొయి చదుంకోటం మాగా పెరిగిన కాడ్నించి దెయ్యాల గోల్దగ్గిందీ యీ గొడవా బోయింది. కాబోతే వుంకోటి గూడా జెప్పకోవాల్నయ్యో. ఉవ్వడు

## వెంకటేష్‌కి క్రొత్తవాళ్లు కావాలట!

గత పదమూడు సంవత్సరాలుగా 42 సినిమాల్లో నటించి తనకంటూ ఒక ప్రత్యేకమైన స్థానాన్ని ఏర్పరచుకున్న హీరో వెంకటేష్ ఎక్కువమంది క్రొత్త హీరోయిన్‌లతో నటించి రికార్డు సృష్టించబోతున్నాడు. ఖుష్బూ, ఫరా, టాబూ, దివ్యభారతి, అంజలాజవేరీ, ప్రీతిజింతా అందరూ మొదటిసారిగా తెలుగులో వెంకటేష్‌తో కలిపి నటించినవారే. తెలుగులో కూడా ఆ మాత్రం అందమైన వాళ్లుంటే నటించడానికి



కొత్త రకం చాములోర్లు వత్తండారు జూసినావా? అదవరకొచ్చే చాములోర్లికి డబ్బుణికి కాపీనం జాత్తి గాని ఢొక్క చుద్ది కలికానిక్కూడా వుండేది గాదు. ఈ కొత్త చాములు డబ్బుల కాపీనంలో పాతోల్ల తల్దన్నే వోల్లే గాకుండా ఇంగిలిపీచూ, గింగిలిపీచూ మాగా యిదిలిత్తారంట. మొన్నా మద్దిల ఏవయిందనుకున్నా?


వా తమ్ముడి బిడ్డకి బిడ్డ బుడితే సూత్తాని కని ఆడూ, వేమూ గలిసి ఆల్లూరు బోయివాం. అయిదారొందల గడవుండే వూరు. ఏదో ఆల్ల ఎగసాయిం పన్లు ఆల్లు జూసుకుంటూ కదువులో నల్ల కదలకుండా గడిపేవోల్లు జెవం. ఆటాత్తుగా ఆ వూరు కొండ పక్కవంట ఒక కొత్త చావు లోరు పాకేసుకొని పదిమంది సిసువుల్ని బెట్టుకోని కూకున్నాడంట. నాలుగు రోజుల్లో సుట్టు పక్క లూల్ల నించి జెవం రావటం మొదులుపెట్టారు. ఎట్టా పాకిందో ఏందో గాని అందురూ జెప్ప కోటం ఆ చాములోరికి మయమలున్నయ్యాని. ఇంకేవయ్యిందీ ఆయిన కూరుసొని జెవం జేసు కువేటప్పుడు జెవవంతా బొయ్యి ఆయినెదురుగ్గా కూసుంటారవమాట. ఎప్పుడ్నో ఆటాత్తుగా ఆయినికి తుమ్ములొత్తయ్యి. అట్టా దుమ్మినప్పుడు ఎవురెవురు వొంటి మీన్నయితే ఆ తుంపర్లు బడతయ్యో ఆల్లకి అదురుట్టయోగం బట్టుద్దంట. ఏ యాపారమ్మొ ట్టుకున్నా కలిసొత్తదంట!

ఇంక జూసుకో నా చావి రంగా! ఏం జెనం! యినకేత్తే రాల్ని జెవం సంగరకొండ తిర్నాలకి రారయ్యా యిట్టంటి జెనం! తోసుకుంటం, వెట్టు కుంటం, బండ బూతులు తిట్టుకుంటం. చావులోరి ఎదురుగ్గా ముందర గూకోటానికి పెద్ద పెద్ద మంతుర్ల కాడ్నించి వుత్తరాలు దెచ్చుకోటం! ఏం జెప్పమంటా ఆ గందరగోలం! టూరిట్టు బస్సుతోల్లు బలే చందు దొరికిందిరా అన్జెప్పి బసుల మీన బసుల జెవాన్ని దోలకొచ్చి డబ్బులు బోసుకున్నారు. ఇట్టా వొచ్చే జెనాబాకి మరి తిండీ దిప్పలూ కావాల గదా! అందుకోసరం వూరు సుట్టూతా తరతరాల మట్టి వుండ తోటల్ని గొట్టేసి వోటల్లు కట్నారు. రోడ్డులేస్నారు. చందట్లో చమారాదవని చానామంది పోరంబోక పొలాల్నమ్ముకొని బాగ్గె మంతులై పోయ్నారు. ఊల్లో కొత్త కొత్త మేడలూ మిద్దిలూ లేసినయ్యి. మొత్తానికి వూరంతా అతలాకుతలం అయ్యిపోయిందనుకో. ఇట్టాగ రొండేల్ల పాటు చావులోరి పెబ ఏం ఎలిగినా ఎలిగిందయ్యా.

ఇంతట్లోకి యేవయ్యిందో దెలీదు గాని చావు లోరి తుమ్ములు మంతరవేత్తే కట్టుబట్టట్టు కట్టుబడి పోయినయ్యి. దాంతోటి జెవం రావటాలు గూడా తగ్గుముకం బట్టింది. ఇజ్జాసి ఇక ఆ చావు లోరు తుమ్ములెచ్చుకోటానికి బడ్డ పాటులు ఆ బగమంతుడికే దెలియాల. ఆ కట్టాలు వగోడిగ్గూడా వొద్దయ్యా. ఏం జెప్పమంటావు! నిమచ నిమచానికీ నన్నీల్ల తానాలు, తడి వెత్తిన నిమ్మకాయ రసాలు–మర్దనాలు, ముక్కుల్లో గుడ్డ పేలికలు బెట్టి తిప్పటాలు..ఆ గురువూ, సిసు వుల బుర్రలకి ఏ ఆలోసినొచ్చినా గాని అదాయిన మీద పెయోగిచ్చారన్నమాట. సివరాకి ఏందో పెద్ద ఆసుపత్తిరి నించి పెద్ద పెసలిట్టు డాకటేరుని గూడా దీసకొచ్చి పరిచ్చ జేయిచ్చినారంట. ఎప్ప డన్నా వూప్పుం జేసి కదువు బిగబట్టినప్పుడు కదువు కాలీ జెయ్యడానికి ముడ్లోంచి అదేందో బెడతారే! అట్టా యీన ముక్కుల్లోనించి యేదన్నా బెట్టి లోపల్నించి తుమ్ములు దెప్పించమని ఆ డాకటేర్ని కాల్లా యేల్లా బడ్నారంట. ఆ డాకటేరూ శావా పెయుత్నాలు జేశాడంటారు కొంతమంది. కాదూ యీల్ల యవారం జూసి వావా బూతుల్దిట్టి మొగాన వుమ్మేసి పొయ్యాడంటారు మరి కొంతమంది. అస లుకి ఏం జరిగిందో ఆ బగుమంతుడికే దెలియాల. మొత్తం మీన ఒక రేత్తిరికి రేత్తిరి వూరందరూ

## దాసరికి ఎన్.టి.ఆర్. 'స్వర్ణ కంకణం'

వంశీ ఆర్ట్సు థియేటర్స్ వారు క్రొత్తగా ప్రవేశపెట్టిన 'ఎన్.టి.ఆర్ స్వర్ణ కంకణం' బహుమతిని మొదటిసారిగా దాసరి నారాయణరావుకు ప్రదానం చేశారు. ఈ అవార్డుల కమిటీ చైర్పర్సన్, మహిళా కాంగ్రెసు నాయకురాలు నన్నపనేని రాజకుమారి మాట్లాడుతూ ఇప్పటికి 140 పై చిలుకు చిత్రాలకు దర్శకత్వం వహించి, సినిమాకి సంబంధించిన అన్ని రంగాలలో అనుభవం ఉన్న దాసరి కంటే అర్హులైన వ్యక్తి ఇంకెవరూ కనిపించలేదు అంటున్నారు.




**రూ. 2,50,000/- విలువగల బహుమతులను గెలుపొందండి**

| | | |
|---|---|---|
| 9 | 8 | 13 |
| 14 | 10 | 6 |
| 7 | 12 | 11 |

ప్రత్యేక బహుమతి: రాజ్‌దూత్ మోటార్‌సైకిల్ లేదా కలర్ టి.వి.

| | | |
|---|---|---|
| 10 | | |
| | 11 | |
| | | 12 |

**కన్సొలేషన్ బహుమతి:** మ్యూచువల్ బెనిఫిట్ చెయిన్ లింక్ స్కీమ్ క్రింద టూ ఇన్ వన్ ట్రాన్సిస్టర్, ఫొటోగ్రాఫిక్ కెమెరా, రిస్ట్‌వాచ్. ఇచ్చినట్టి నమూనా ప్రకారం 9 ఖాళీ గడులను గీయండి. 7 నుండి 15 వరకు గల అంకెలను ఉపయోగించి అడ్డంగా, నిలువుగా మరియు ఏటవాలుగా ఎటు కూడినా మొత్తం "33" వచ్చేలా చూడాలి. ఒక అంకెను ఒకసారి మాత్రమే ఉపయోగించాలి. కాంపిటీషన్ పోస్టుకార్డు/ ఇన్‌లాండ్/ ఎన్వలప్‌పైన ఆర్డినరీ మెయిల్‌ద్వారా 10 రోజుల లోగా మీ ఎంట్రీలను పంపించండి. మొదటి 20 ఎంట్రీలకు మిక్సర్- కమ్ గ్రైండర్ ఉచితంగా బహూకరించబడును.

**MAX INDIA** (WAJ) Surir-281205 (U.P.)

నిద్దట్లో వుండవ్వుడు లార్రీల మీవ చామావంతా ఏనుకొని చావులోరు కాత్తా నక్కా పెక్కేస్తాడు. ఎక్కడికి బోవాడో ఎవుడికీ దెలీదు. ధాంతోటి ఆయిన మూలావ బెట్టిన వోటిల్లు మూలబడి వయ్యి. లోడ్ల మీవ రొచ్చుగుంటల్లో పందులు కాపరాలు బెట్టినయ్యి. ఒక్క వోటలోడు మాత్తరం ఎందుకోదెల్దు గాని యింకా తెరిచుంచి ఎవ్వడు ఎవ్వడు జూసినా యిగల్దోలుకుంటా వుంటాడు.

ఇట్టాటోల్లయ్యా యివ్వడొత్తన్న చావులోర్లు. ఒక చావి బొడ్డో వంచి చివలింగం దీత్తాడంట! ఇంకో పిల్ల చావి చూట్టానికొచ్చినోల్లవి గిల్లితే ఆల్లకి చుబం ఆట. గాట్లు బడేటట్టుగా కొరికితే యింక మగాబోగడే వంట. నీల్లల్లో ఏలు బెట్టి పిల్లల్ని బుట్టిచ్చే చావులోరు ఒకాయిన. ఆడ చాములు గూడా రగరకాలోల్లు వుండారంట. ఈ ఎర్రికి అంతూ పొంతూ లేదో ఏందో! చదుంకున్నోల్లు యిట్టాంటోల్ల మాయిల్లో బడర్లే అనుకుంటంకి గూడా యీల్లేదు. కట్టం జెయ్యకుండానే డబ్బులు చంపాయియ్యాలని ఎంత చదువుకున్నోల్లయినా సరే ఎవుడో యీబూది బెడితే కలిచొత్తదనీయిత్తే, పెద్ద ఉద్దోగం వచ్చుద్దనీ వావా రకాల దొంగ చాముల జుట్టూ తిరగతన్నారంట మా బుడ్డోడు జెబుతుంటాడు.

చివరగ్గా ఒహ మాట జెవుతా ఇనుకో. వాకు వూహొచ్చిందగ్గర్నించి లెక్కేత్తే ఎన్ని చావుల్ని జూసుంటావంటా? అన్ని రకాల వొయి..సులోల్లు, కులాలోల్లు, మతాలోల్లు, వున్నోల్లు, లేనోల్లు, మొగోల్లు, ఆడోల్లు. ఒక పాలి మడిసై బుట్టినాక ఆ బెమ్మ దేముడికైనా చావు దప్పదయ్యా. కాని మడిసికి చావంటే ఎంత మీతో జూశా. ఎవ్వటికీ ఇక్కడ్నే ఉండిపోతా వన్నట్టు మంచం మీన్నించి దిం‌చెయ్యబొయ్యే వోడు గూడా యింకా ఏందో బావుకోవాల్నని పీకులాడతంటాడు. చావు మాట యింటేనే చత్తావని బయిం జెనాలికి. పీనిగి లేసిన యిల్లు జూడు కొన్నెల్ల బాటు ఎంత పాడుబడినట్టుంటదో! ఎందుకనుకుంటా! అదే చావు బీతంటే. పొయ్యనోల్ల గురిచ్చి కాదు ఏడుపు, వున్నోల్లు మనం గూడా ఎవ్వడో యిట్టాగే పొయ్యే వాల్లమె అని దెల్సుకోటం వొల్ల. అందుకని పెద్ద పెద్ద బొక్కులన్నీ అవుపోన్న బట్టినోల్లంతా చావు మాటకొచ్చేటప్పటికి సెవులు మూసుకుంటాడు. ఇట్టింట వ్వడు మరెవురు అవుపోన్న బట్టినోల్లంతా చావు మాటకొచ్చేటప్పటికి సెవులు మూసుకుంటారు. ఇట్టాంటప్పడు మరెవురు జెయ్యాల్నయ్యా చావు గురిచ్చిన ఆలోచిన్లు? ఎవ్వడూ చావులు జూసేటోడికే, చావంటే బయింవుండదు గనక దాన్ని గురిచ్చి దైర్నంగా ఆలోచించొచ్చు. అందుకనే పొట్ట గొత్తే అచ్చరమ్ముక్క రాలగబోయినా నేను చావుల గురిచ్చి మాట్టాడానికి వకాలతు బుచ్చుకుంటంది.



## మాధురీ దీక్షిత్ సంబంధాలు

కొత్తగా సినిమా ఇండస్ట్రీలో ప్రవేశించిన కుర్ర హీరోయిన్లు అప్పుడప్పుడూ మాధురీదీక్షిత్ లాంటి 'అనుభవం' ఉన్న వాళ్ల మాటలు విని పాటించడం ఎంతైనా అవసరం. నిమిష నిమిషానికీ రంగులు మార్చే ఊసరవెల్లుల్లాంటి హీరోలని నమ్ముకునే బదులు, డబ్బూ పేరూ ఉన్న నిర్మాతలూ, దర్శకుల్ని నమ్ముకుంటేనే ఎప్పటికైన ఫలితం దక్కుతుందట. తన విషయంలో తను నమ్ముకున్న సుభాష్ ఘాయ్, యాష్ చోప్రా, ఎన్. చంద్ర, ఇంద్రకుమార్ లాంటి వాళ్లంతా తనని బాగా చూపించడానికి వాడుకున్నారే గాని, మోసం చేయలేదట.

వేజ్జెప్పేది సరిగ్గా ఇనుకో! అసలికి మడిసి చచ్చాక ఏవవుద్దో దెల్సినోడు యీ బూపెపంచికంలో ఎవుడూ లేడు. ఆ మాట కొత్తే మడిసంటే యీ కట్టి గాకుండగా ఇయింకేదన్నా వుందో లేదో గూడా ఎవుడికీ దెలీదు. పోనియ్యయ్యా మాట వరసకి యీ గాట కట్టి గాకండా యింకేందో వుందనే అనుకో. ఈ కట్టి వసించినాక అది ఎక్కడకో ఎగిరిపోద్దనీ అనుకో. అప్పుడు యీ కట్టికి మల్లే దానిగ్గూడా కట్టచుకాలు ఎట్టా దెలును? ఒకాల అట్టా వుండా గూడా యిక్కడ జేస్న పన్ల మట్టే ఆ కట్టవో, చుకవో వుంటయ్యని ఎందుకనుకోవాల? ఒకాల అట్టా వుండా గూడా యిక్కడ యీ జెలమలో జేసిన పన్లు ఎట్టాగూ గురుతుండవు గదా! మరి అట్టాంటప్పుడు యీ జెలమల గొడవంతా ఎందుకంట? అన్జెప్పి యిట్టా ఎన్నేల్ల బట్టో పల్నేసవ్వడల్లా యిట్టాగా కూకున ఆలోచిత్తావుండీ వుండీ దీని కీలకం ఎక్కడుందరా? అని యిసారిత్తంటే అనుకోకండా మా ఇంటోనే దొరికిందయ్యా చమాదానం.

అదెట్టాగంటే, మా బుడ్డోడు కాలోజీకి పొయ్యేటప్పుడు ఎవ్వడన్నా చెలపల్లో వొచ్చి యిద్దె నా కాడ పెడర్నించేవోడు. ఆడు జెప్పిన సంగతుల్లో ముక్యమైనయ్యి ఏందంటే మడుసులు కోతుల నించి పుట్టకొచ్చారంట. ఎన్నో కోట్ల కోట్ల యేల్ల మంచి బూమ్మీన పేనం వుందట. సిన్న సిన్న జీవాలు కలిసి పెద్దయ్యియ్యి అట్టట్టా మొక్కలూ, ఆటి తరవాత జెంతువులూ పుట్టకొచ్చినయ్యంట. అప్పుడెప్పుడో రాకాసి జెంతువులు వుండేయ్యంట. ఆటికి పొయ్యే గాలవొచ్చి తోకసుక్కో ఏందో ఒచ్చి బూమ్మీద బడి ఆటన్నిటినీ నంపేసిందట. అప్పుడు పావకండా మిగిల్ని జెంతువుల్నించి మ్లలీ కొత్త కొత్త రకాలు ఒచ్చినయ్యంట. సివార్న యిప్పుడు మడుసులొచ్చినారంట.

ఈ యవారం అంతా యిన్నాక ఆలోసిత్తే అప్పుడు దొరికిందయ్యా చావుకి సమాదానం. అదేందంటే, యీ బయమ్మీన చాచితంగా ఏ జెంతువు గాని, మొక్క గాని వుండబోటం లేదు. అన్నీ ఎవ్వడుకప్పుడు పాతయిబోయి కొత్తయి రావాలిసిందే. యీ పేనం అనేదొక్కటేనయ్యా చాచితం? ఎక్కడో ఎట్టానో మొదులయ్యింది, అట్టా అట్టా ఒక పాట్నించి యింకోపాటికి పాక్కుంటూ బోతంటది. ఈ మడుసులు గాని ఉంకో రకమైన జెంతువులు గాని యిట్టా ఒచ్చి అట్టా బొయ్యేయే. దాని పనికి అవుసరం ఐనంత వరుకు వుంచుద్ది. చావకుండానే వుండాలనే యీ పేనం ఎవ్వటికవ్వుడు కొత్త కొత్త రకాల యేసాలు మారుత్తుందనమాట. అందుకనే పుట్టిన పెతి కట్టినీ నంపి దీనికన్నా మంచిది వత్తదేదో సూద్దాం అని యీ పేనం ఎవ్వటికవ్వుడు పెయిత్నం జేస్తంటదనమాట. యీ బూమ్మీన గావి, యింకెక్కడన్నా గానీ పుట్టిన జీవి యీ పేనం కాసేవు తొడుక్కుని యిడిసేసే పొక్కా అనుకో. ఎవ్వటికవ్వుడు పొక్కల్ని మారుసుకుంటా కొత్తకొత్తయ్యి యేసుకోమ్మాత్తా వుంటదనమాట.

వాకనిపిచ్చిందేందంటే, మనోల్లు అన్ని జీవాల్లో వలా వుండ యీ పేవాన్నే పరవాత్తన అన్నారు. ఒక్కో జీవిలో వుండే పేవాన్ని జీవాత్తన అవన్నారు. ఇందుకాతన, మడిసి చచ్చాక ఏవౌతాడంటే, ఏవీ కాడు. కట్టి కాత్తా మట్టిలోనో పోతే మంటల్లోనో కలుస్తుద్ది. పేవం అనేది కట్టి కంటే యిడిగా యింకెక్కడా లేదు గనక దాంతోటే బోద్ది. ఇంక జెలమా, ఎనక జెలమా అంటావా, అయ్యగ ఏరే ఎక్కడ్నో లేవు. బిడ్డల్ని గంటనే కొత్త జెలమం ఎత్తినట్టు. మనో వున్న పేనం అంతరిచ్చి పోకండా కొత్త జీవుల్ని జేసి వదెయ్యటం అన్నమాట. పేవానికి కొత్త జెలమం అంటే. అయిదంగా పేవం వున్న అన్ని జీవాల ముక్యమైన పని ఆ పేవాన్ని బద్దరంగా వుంకో తరాలకి పొడిగిచ్చటం, అంతకి మించి యేరే యింకోటి లేదు.

పీనిగ తగలట్టం అయ్యి మంట ఆరిపోయినట్టు ఆటు పక్క సూరియుడు యియాల్టికి ఆరిపోతన్నాడు. బాగా సీకటి బడకముందే యింక నేను బువ్వ దినాల. ఈ పూటకి నా పోచుకోలు మాటల్ని యి జాలిత్తా గావి దూరాబారం బడొచ్చినట్టున్నా యింక బొయ్యిరావయ్యా.